# యువతకు
# స్వామి వివేకానంద



# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | యుగపురుషుడి ఆగమనం | ..... | 1 |
| 2. | ఆత్మాన్వేషణ | ..... | 41 |
| 3. | అగ్నిపరీక్ష | ..... | 85 |
| 4. | పరివ్రాజక జీవితం | ..... | 129 |
| 5. | సన్నద్ధత | ..... | 179 |
| 6. | విజయ కేతనం | ..... | 217 |
| 7. | కొనసాగింపు | ..... | 259 |
| 8. | స్వదేశాగమనం | ..... | 281 |
| 9. | మళ్ళీ పాశ్చాత్యానికి | ..... | 335 |
| 10. | దిశా నిర్దేశం | ..... | 369 |
| 11. | మహాభినిష్క్రమణ | ..... | 377 |
| 12. | ఇంతకీ ఎవరీయన! | ..... | 389 |
| 13. | యువత నుంచి స్వామి వివేకానంద ఆశించేదేమిటి? | ..... | 413 |

# 1

# యుగపురుషుడి ఆగమనం

కాలగమనంలో దీర్ఘ విరామాల నడుమ ఈ లోకంలోకి ఒక వ్యక్తి అప్పుడప్పుడు అడుగు పెడుతుంటాడు. అతడు నిస్సందేహంగా మరొక లోకం నుంచి వచ్చే బాటసారి. అతడు ఎంతో దూరాన ఉన్న తన లోకంలోని దివ్య వైభవాన్ని, శక్తిని, తేజస్సును కొంత ఈ దుఃఖమయ ప్రపంచానికి కొనివస్తాడు. అతడు మానవుల మధ్యనే సంచరిస్తాడు. కాని ఇక్కడ అతనికి స్వస్థలంలో ఉన్నట్లుండదు. అతడొక యాత్రికుడు, కొత్త వ్యక్తి. కొద్దికాలం మాత్రమే గడపటానికి ఈ లోకంలోకి వచ్చినవాడు.

అతడు తన చుట్టుపక్కల ఉన్న మనుష్యుల జీవితాలలో పాలుపంచుకుంటాడు. వారి సుఖదుఃఖాలలోకి ప్రవేశిస్తాడు. వారితో పాటు ఆనందిస్తాడు, దుఃఖిస్తాడు. కాని వాటన్నిటి మధ్యా తానెవరో, ఎక్కడ నుండి వచ్చాడో, తన రాక యొక్క పరమార్థమేమిటో ఎన్నడూ మరచిపోడు. తన దివ్యత్వాన్ని ఎప్పుడూ విస్మరించడు. తానున్న కొద్దిపాటి కాలంలోనే మానవాళికి శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చే కార్యాలనెన్నో ఒనరుస్తాడు.

ఈమారు అటువంటి వ్యక్తి ఆగమనానికి కలకత్తా నగరం వేదికైంది. అది సిమ్లా పేటగా పేర్కొనబడే కలకత్తా నగరంలోని ఒక ప్రాంతం. అక్కడ పేరుగాంచిన కాయస్థ క్షత్రియులైన దత్తకుటుంబం నివసించేది. చదువు, సంపదలకు; దానధర్మాలకు, ఉదార, అభ్యుదయ భావాలకు ఆ వంశం పేరెన్నికగన్నది. ఆ పేటలోని గౌర్‌మోహన్ వీధిలో రాజప్రసాదాన్ని తలదన్నేటువంటి ఒక పెద్ద

భవంతిలో రామమోహనదత్తా నివసించేవాడు. ఆయన ఒక ఆంగ్లేయ న్యాయవాది వద్ద ప్రధాన గుమాస్తాగానూ, వృత్తిలో భాగస్వామిగానూ ఉండేవాడు. ఆయన పెద్ద కుమారుడైన దుర్గాప్రసాద్‌కు ఒక దివాను కుమార్తెయైన శ్యామసుందరీదేవితో వివాహం జరిగింది. న్యాయశాస్త్ర కోవిదుడైన దుర్గాప్రసాద్ ఒక కుమారుడు జన్మించిన కొద్దికాలానికే తన 25వ ఏట సర్వసంగ పరిత్యాగం చేసి ఇల్లు విడిచి వెళ్ళిపోయాడు. 1836లో జన్మించిన ఆ కుమారుడే స్వామి వివేకానంద తండ్రియైన విశ్వనాథ్ దత్తా.

విశ్వనాథ్‌కు మూడేళ్ళ ప్రాయంలో కుమారుడిని తీసుకుని తల్లియైన శ్యామసుందరి కాశీయాత్రకు బయలుదేరింది. పడవమీద గంగలో ప్రయాణిస్తూ కాశీని సమీపిస్తుండగా విశ్వనాథ్ అకస్మాత్తుగా గంగానదిలో పడిపోయాడు. బిడ్డను రక్షించడానికి క్షణం కూడా తటపటాయించకుండా ఈత రాని శ్యామసుందరి కూడా నదిలో దూకేసి బిడ్డను గట్టిగా పట్టుకుంది. ఇంతలో హఠాత్తుగా ఒక వ్యక్తి నీళ్ళలోకి దూకి ఆ ఇద్దరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు. ఆమె కాశీలో పూజలు చేస్తూ కొన్ని రోజులు గడిపింది. ఒక రోజు గంగలో స్నానం చేసి విశ్వనాథ ఆలయానికి పోతున్నప్పుడు దారిలో కాలుజారి కిందపడటంతో ఆమెకు స్పృహతప్పింది. ఆ సమయంలో ఆ దారిన పోతున్న ఒక సన్న్యాసి ఆమెను మెట్లమీదకు చేర్చి స్పృహ తెప్పించడానికి ప్రయత్నించసాగాడు. మెల్లగా స్పృహలోకి వచ్చి కళ్ళు తెరచి చూసిన శ్యామసుందరి తనకు సపర్యలు చేసి స్పృహ తెప్పించిన వ్యక్తి వేరెవరో కాదు, సాక్షాత్తూ తన భర్తయైన దుర్గాప్రసాద్ అని గుర్తించింది. ఇద్దరూ పరస్పరం గుర్తుపట్టారు. అది ఒక్క క్షణమే! దుర్గాప్రసాద్ ఠక్కునలేచి "ఆహా! మాయ, మాయ!" అంటూ రివ్వున అక్కణ్ణుండి వెళ్ళిపోయాడు. శ్యామసుందరి కూడా మెల్లగా భారంగా లేచి ఆలయ ప్రదక్షిణకు బయలుదేరింది.

విశ్వనాథ్ పెరిగి పెద్దవాడయ్యాక ఒకసారి కాశీకి వెళ్ళి తండ్రి ఆచూకీ కోసం గట్టిగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. తండ్రి ఇంటి నుంచి వెళ్ళిపోయిన తరువాత, విశ్వనాథ్ పినతండ్రి అయిన కాళీప్రసాద్ కుటుంబ బాధ్యత చేగొన్నాడు. ఆయనకంటూ సంపాదన ఏమీలేదు. దాంతో ఉమ్మడి

# 2

# ఆత్మాన్వేషణ

మానవ జీవితంలో కొన్ని సమయాల్లో కొన్ని సంఘటనలు, కొన్ని ప్రేరణలు, కొన్ని మాటలు ఒక గొప్ప మలుపును కల్పిస్తాయి. నిశ్చితార్థం నాడు భోజనాలకు ఆలస్యం కావడం సదాశివబ్రహ్మేంద్రులు రూపొందడానికి కారణమయింది. నరేంద్రుని జీవితంలో అట్టి సంఘటనగా విరాజిల్లినవి శ్రీరామకృష్ణులతో సమావేశమూ, తండ్రి మరణమూ. శ్రీరామకృష్ణులతో నరేంద్రుని సమావేశం దైవసంకల్పం! ఆ సమావేశాన్ని పరికించే ముందు శ్రీరామకృష్ణుల గురించి కాస్త తెలుసుకొందాం!

"భారతదేశపు మూడు వేల సంవత్సరాల పారమార్థికతనూ, సాంస్కృతిక వారసత్వాన్నీ ఒక్క జీవితకాలంలో జీవించిన వ్యక్తి" అని శ్రీరామకృష్ణ పరమహంసను విఖ్యాత ఫ్రెంచి రచయితా, మేధావీ అయిన రోమా రోలా అభివర్ణించాడు. ఆధ్యాత్మిక జీవితానికి ఒక నిఘంటువు శ్రీరామకృష్ణులు. ఆయన జీవిత అధ్యయనం ద్వారా మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని అవగతం చేసుకోగలం.

ఆయనను గురించీ, ఆయన దివ్యమయ జీవితం గురించీ అనేక గ్రంథాలు వెలువడ్డాయి. కనుక ఇక్కడ మనం పరమహంస జీవితంతో నరేంద్రుని జీవితం ఏ విధంగా ముడివడి ఒక నూతన సందేశాన్ని లోకానికి అందించిందీ, ఆధునిక యుగానికి పునాదిగా అమరిందనే అంశం మాత్రం పరికిద్దాం.

చదువు సంధ్యలు లేని ఒక సామాన్యునిగా, ఒక కుగ్రామంలో శ్రీరామ కృష్ణుల జీవితం ప్రారంభమయింది. కాని భగవత్సాక్షాత్కారం పొందాలనే

తీవ్ర తపన అతి చిరుప్రాయం నుండే ఆయనలో నెలకొంది. యువప్రాయంలోనే ఆయన దక్షిణేశ్వర కాళికాలయంలో పూజారిగా నియుక్తులయ్యారు. తాను నిర్వర్తిస్తున్న పూజను నిజంగానే కాళీమాత స్వీకరిస్తున్నదా లేకపోతే వట్టి శిలావిగ్రహానికి మాత్రమే పూజ చేస్తున్నానా అనే ప్రశ్న ఆయనలో చెలరేగింది. నిజంగానే కాళీమాత తమ పూజను స్వీకరిస్తున్న పక్షంలో ఆ విషయం తనకు తెలియాలి, ఆమెను దర్శించాలనే మనోవ్యాకులతా, తీరని దాహమూ ఆయనలో ఒక పిచ్చిగా ఎదిగింది. ఆరు సంవత్సరాల నిరంతర వ్యాకులతానంతరం కాళీమాత సాక్షాత్కారం ఆయనకు లభించింది!

కాళీమాత దివ్యదర్శనం మానసిక తృప్తిని ఇవ్వడానికి బదులు ఆయనలో తీవ్ర అన్వేషణాగ్నిని రగిల్చింది. ఎన్ని మార్గాలున్నాయో, అన్ని మార్గాల ద్వారా జగజ్జనని మహిమను తిలకించాలి, అన్ని మార్గాల ద్వారా భగవదానందాన్ని చవిచూడాలనే ఉత్సుకత ఆయనలో కట్టలు తెంచుకొంది. దాంతో హిందూమతంలోని విభిన్న శాఖలనూ, అన్యమతాలైన క్రైస్తవ, మహమ్మదీయ మతాలను ఆచరించి, వాటిలో ప్రతి ఒక్కదానిలోనూ పరమ గమ్యాన్ని సాధించారు. మత చరిత్రలో ఇలాంటి సంఘటన ఇంతకు మునుపు కనీవినీ ఎరుగం.

ఈ విధంగా తమ సంశోధనల పిదప ఆయన, 'ఎన్ని మతాలో అన్ని మార్గాలు' అనే సత్యాన్ని ఆవిష్కరించారు. ఏ మతంలోనూ దోషం చూడవద్దు, అన్ని మతాలూ పరమ సత్యం వైపు మనలను తోడ్కొని వెళ్లేవే. కనుక మతాల మధ్య ఘర్షణ వద్దు. ఒక వ్యక్తి తన మతాన్ని మనఃస్ఫూర్తిగా అనుసరిస్తే చాలు, అదే అతణ్ణి పరమ సత్యానికి చేర్చే బాటగా ఏర్పడుతుంది. ఈ మత సామరస్య భావన కాలావశ్యకతకు ఎంతో అనుకూలమయినది.

ప్రత్యేకించి పలురకాల ఛాంధస భావాలతో కులం, మతం, జాతి పేరుతో ఎన్నోరకాల మారణహోమాలు జరుగుతున్న నేటి ఆధునిక సమాజానికి శ్రీరామకృష్ణులు ఆవిష్కరించిన ఈ సామరస్య భావన ఒక సరికొత్త ఉషోదయాన్ని కొని తెస్తుందనడంలో ఎటువంటి సందేహమూలేదు.

# 3

# అగ్నిపరీక్ష

ఈ విధంగా ఆధ్యాత్మిక సాధన, శ్రీరామకృష్ణుల సంసర్గం, చదువులతో సాగుతూ వచ్చిన నరేంద్రుని జీవితంలో హఠాత్తుగా పెనుతుపాను వచ్చింది.

దేశం, భాష, జాతి, మతం ఇత్యాదులన్నింటికీ అతీతంగా తాత్త్వికులందరినీ సతమతం చేసిన ప్రశ్న ఏదైనా ఉందా అంటే అది ఇది: "ఈ లోకంలో దుఃఖం ఎందుకు ఉంది?" ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి వారిలో పలువురు ప్రయత్నించకపోలేదు. కాని సబబైన సమాధానం లభించని ప్రశ్నగానే అది మిగిలిపోయింది. జీవితం సుఖదుఃఖ మిశ్రితం. ఎవరూ పరిపూర్ణ సుఖంతో జీవించలేరు. అదే విధంగా జీవితమంతా దుఃఖమయంగానూ గడపరు. ఆశ్చర్యపరిచే నిజం ఏమిటంటే అనేక మహత్కార్యాలు సాధించిన మహనీయులందరికీ సుఖం కన్నా దుఃఖమే ఉత్కృష్ట మార్గదర్శిగా విరాజిల్లింది. దుఃఖాల నుండే వారు ఎక్కువ పాఠాలు నేర్చుకొన్నారు. దుఃఖాలే వారిలో నిద్రాణావస్థలో నున్న అనేక శక్తులనూ, ప్రతిభలనూ అభివ్యక్తం చేశాయి. దుఃఖాలే వారికి మానవాళిని ప్రేమించడానికి ప్రేరణనిచ్చాయి. దుఃఖాలే మానవకోటి కోసం వారిని పాటుపడజేశాయి. తన ఇరవై ఒకటవ ఏట నరేంద్రుడు అటువంటి దుఃఖభరితమైన ఘట్టాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది.

1884 ప్రారంభం. నరేంద్రుని బి.ఏ. పరీక్షలు అప్పుడే పూర్తయ్యాయి. పరీక్షా ఫలితాలు జనవరి 30వ తేదీన వెలువడ్డాయి. అతడు రెండవ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. విశ్వనాథ్ అతణ్ణి నిమాయ్‌చరణ్ బోస్ అనే సుప్రసిద్ధ న్యాయవాది

వద్ద సహాయకునిగా చేర్పించాడు. మెట్రోపాలిటన్ కళాశాలలో మూడేళ్ల న్యాయశాస్త్ర పాఠ్యక్రమంలో కూడా చేర్పించాడు. న్యాయశాస్త్ర అధ్యయనం నిమిత్తం నరేంద్రుడు ఇంగ్లాండు వెళ్లగోరాడు. విశ్వనాథ్ కూడా అందుకు అంగీకరించాడు. కాని విధి వక్రిస్తుందని ఎవరి కెరుక!

ఫిబ్రవరి 25 వ తేదీ. ఆ రోజు నరేంద్రుడు వరాహనగర మిత్రుల ఆహ్వానంపై అక్కడకు వెళ్లాడు. రాత్రి పదకొండు గంటల దాకా ఆటపాటల సందడితో ఆ చోట ఆనందం వెల్లివిరిసింది. పిదప అందరూ కలసి భోజనం చేసి, పడుకొనే కబుర్లు చెప్పుకొంటున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో హఠాత్తుగా మిత్రుడొకడు వచ్చి నరేంద్రుణ్ణి పిలిచాడు. 'ఈ అపరాత్రి వేళ ఇతడు ఎందుకు ఇక్కడకు వచ్చాడు చెప్మా?' అనుకొంటూ నరేంద్రుడు వచ్చిన వ్యక్తి వైపు తేరిపార చూశాడు. వచ్చిన వ్యక్తి తటపటాయిస్తూ తాను తెచ్చిన సమాచారం చెప్పాడు –

"మీ నాన్నగారు గుండెపోటుతో మరణించారు."

కాళ్ల క్రింద భూమి విచ్చుకొని తను తలక్రిందులుగా పాతాళంలోకి పడిపోతున్నట్లు అనిపించింది నరేంద్రునికి!

కాసేపటికి తేరుకొని, గుండె పగిలే దుఃఖాన్ని భరిస్తూ బయలుదేరి ఎలాగో కలకత్తాకు వచ్చి చేరాడు నరేంద్రుడు. విపరీతమైన పనుల ఒత్తిడి కారణంగా కొద్ది కాలంగా విశ్వనాథ్ బాగా అలసిపోయి ఉన్నాడు. రాత్రి దాదాపు పది గంటలప్పుడు హఠాత్తుగా గుండెపోటుతో మరణించాడు. విశ్వనాథ్ భౌతికకాయం శ్మశానానికి తీసుకెళ్లడానికి సిద్ధం చేయబడింది. నరేంద్రుని తల్లి, సోదర సోదరీమణులు విలపిస్తున్నారు. మొదట్లో నరేంద్రుడు తన దుఃఖాన్ని బయటకు వ్యక్తం చేయలేదు. కాని ఎంతసేపు! కాసేపట్లో అతడు కూడా 'ఓ' అంటూ విలపించాడు. కుమారులలో నరేంద్రుడు పెద్దవాడు. తండ్రి అంత్యక్రియలు అతడు విధివిహితంగా నిర్వర్తించాడు.

విశ్వనాథ్ మరణానంతరమే ఆయనను గురించిన ఒక నిజం వెలుగులోకి వచ్చింది. "నా కోసం ఏం చేశారు?" అని ఒకసారి నరేంద్రుడు ఆయనను

4

# పరివ్రాజక జీవితం

తల్లితండ్రులు, చుట్టాలూ, పక్కాలూ, మిత్రులు అందరినీ వదలిపెట్టి ఒంటరిగా జీవించాలి; ఏ స్థలంలోనూ స్థిరంగా ఉండిపోకుండా సంచారం చేస్తూనే ఉండాలి; చేతకర్ర, కమండలం మాత్రమే తీసుకొని వెళ్లాలి. ఆత్మను మాత్రమే తోడుగా చేసుకోవాలి - ఒక సన్న్యాసి ఈ విధంగా జీవించాలని కోరుకొంటాడు. స్వామీజీ ఆశయం కూడా అదే. అలాంటి జీవితం కోసం ఆయన పరితపించారు.

తన పరివ్రాజక యాత్రను స్వామీజీ కాశీక్షేత్రంతో ప్రారంభించారు. ఒకరిద్దరు సన్న్యాస శిష్యులతో కలిసి స్వామీజీ కాశీని సందర్శించారు. కాశీక్షేత్ర ఆధ్యాత్మిక వైభవానికి స్వామీజీ ముగ్ధుడైపోయారు.

కాశీలోని అందమైన దేవాలయాలలో దుర్గాదేవి ఆలయం ఒకటి. ఒక రోజు స్వామీజీ అక్కడకు వెళ్ళి దేవిని దర్శించుకొని, ఒక అడుగు వెడల్పు గల కాలిబాట గుండా తిరిగి వస్తున్నారు. ఆ బాటకు ఒక వైపు పెద్ద కొలను, మరొక వైపు ఎత్తైన ప్రహరీగోడ ఉన్నాయి. హఠాత్తుగా ఒక కోతుల గుంపు ఆయనకు ఎదురైంది. స్వామీజీ నడకవేగం తగ్గింది; ముందుకు వెళ్లడానికి సంశయించారు. ఆయన వెనుకంజ వేయడం గమనించిన ఆ కోతుల గుంపు ఆయన వైపు దూసుకురాసాగింది. స్వామీజీ వెనుదిరిగి పరుగెత్తసాగారు. కోతులు కూడా వదలిపెట్టకుండా ఆయనను తరుమసాగాయి. ఆయన వేగం పెరిగేకొద్దీ కోతుల వేగం కూడా అధికమై ఆయన మీద పడి కరవబోయాయి. ఇక సంబాళించుకోలేని

నిస్సహాయ స్థితికి స్వామీజీ గురయ్యారు. ఆ సమయంలో ఒక వృద్ధసన్న్యాసి కంఠస్వరం ఇలా వినవచ్చింది: "ఆగు, ఆగి ఎదుర్కో జంతువులను ప్రతిఘటించు."



**కాశీ పట్టణం**

ఈ మాటలు వినగానే స్వామీజీలో నూతనోత్సాహం పెల్లుబికింది. పరుగెత్తడం ఆపారు. ధైర్యంగా నిలబడి కోతులవైపు తీక్ష్ణంగా తదేకంగా చూశారు. అంతే అవి వెనుకకు తగ్గసాగాయి. పిదప స్వామీజీ ముందుకు సాగినప్పుడు అవి వెనక్కు తిరిగి పలాయనం చిత్తగించాయి.

ఈ సంఘటన స్వామీజీ మనస్సుపై చెదరని ముద్ర వేసింది. ప్రకృతి ఉద్ధృతాలను, సమస్యలను ప్రతిఘటించి నిలబడాలి, వాటికి ఎన్నడూ దాసోహం కాకూడదనే పాఠం ఈ సంఘటన నుండి స్వామీజీ నేర్చుకొన్నారు. ఆయన చేసిన పలు ప్రసంగాలలో ఈ సంఘటన నుండి తాను నేర్చుకొన్న పాఠం ప్రభావం ఉండడం చూడవచ్చు.

కాశీలో బసచేసిన రోజుల్లో స్వామీజీ పలువురు సన్న్యాసులను, సర్వజ్ఞులను కలుసుకొన్నారు. వారిలో త్రైలింగస్వామి, భాస్కరానంద ముఖ్యులు.

# 5

# సన్నద్ధత

స్వామీజీ జీవితంలోనూ, మహత్కార్యాలు సాధించడంలోనూ తమిళనాడు కీలక పాత్ర వహించింది. పాశ్చాత్య దేశాలకు వెళ్లాలనే ఉద్వేగం ఆయనకు ఇక్కడ నుండే, ముఖ్యంగా కన్యాకుమారీదేవికి మ్రొక్కి, అక్కడ ఆయన అనుష్ఠించిన ధ్యానానంతరం కలిగింది. ఆ సంఘటనకు ముందు ఆయన పరివ్రాజక జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు పరికించవలసివుంది. అవి జరిగిన స్థలమూ, కాలమూ కచ్చితంగా తెలియకపోవడం వలన వాటిని ఇక్కడ సంగ్రహంగా పొందుపరచాం.

ఒక వ్యక్తి ఒక సందర్భంలో స్వామీజీతో పాటు ప్రయాణించసాగాడు. అతడు విద్యాధికుడు. చక్కని లోకజ్ఞానమూ, కుశాగ్రబుద్ధీ సంతరించుకొన్న వ్యక్తిలా కనిపించాడు. కాని అద్భుతాలను ఇట్టే నమ్మేవ్యక్తిలా ఉన్నాడు. తాను హిమాలయాలలో నివసించిన విషయం స్వామీజీ ప్రస్తావించగానే అతడు, "స్వామీజీ, అక్కడ సిద్ధగణాలను కలుసుకొన్నారా?" అని అడిగాడు, అతడు ఎంతదూరం వరకు పోతాడో చూద్దామనుకొన్న స్వామీజీ సంభవించని కొన్ని అద్భుతాలను ఏకరవుపెట్టారు. మహాత్ములయిన సిద్ధులు తమ వద్దకు వచ్చినట్లూ, ప్రపంచం అంతం గురించి తమతో చెప్పినట్లూ తెలిపారు. ఈ యుగాంతం ఎప్పుడో, ప్రళయం ఎప్పుడు సంభవిస్తుందో, తదుపరి యుగం ప్రారంభమయినప్పుడు ఏ ఏ సిద్ధపురుషులు ఎవరెవరుగా జన్మించి ఏ విధంగా మానవాళికి ఎలా మార్గదర్శకత్వం వహిస్తారో అతిశయోక్తులు జోడించి స్వామీజీ కట్టుకథలు అల్లారు. ఆ సహ ప్రయాణీకుడు సంశయరహితంగా అంతా

వినసాగాడు. ఆ తరువాత ఇంతదాకా ఇన్ని అద్భుతాలను వివరించి చెప్పిన స్వామీజీని కృతజ్ఞతాపూర్వకంగా భోజనానికి ఆహ్వానించాడు.

ఆ రోజు ఆ వ్యక్తి సమర్పించిన ఆహారం స్వీకరించారు. తరువాత ఒక క్షణం ఆతణ్ణి ప్రశాంతంగా చూశారు. ఆ వ్యక్తికి కుశాగ్రబుద్ధి, విశాలహృదయం ఉన్నాయి. కాని రెంటినీ చెడగొట్టింది ఆతడి మూఢనమ్మకం. అతడికి సత్యాన్ని ఎరుక పరచగోరిన స్వామీజీ ఆప్యాయంగా అతడితో ఇలా అన్నారు:

"ఇంత చదువూ, తెలివితేటలూ ఉన్న నువ్వు నేను చెప్పిన కల్పిత కథల నన్నింటినీ నమ్ముతున్నావే? మిత్రమా, నువ్వు బుద్ధిశాలివి. నీలాంటి వారు వివేకాన్ని ఉపయోగించాలి కదా? ఆధ్యాత్మికత అన్నది చమత్కారమూ, గారడీ కాదు, మిత్రమా! వీటిలో ఆసక్తి ఉన్నంత దాకా మనిషి కోర్కెలకు బానిసగాను, స్వార్థపరుడుగాను ఉండిపోతాడు. సుగుణాలు, సత్ప్రవర్తనలలోనే నిజమైన శక్తి ఉంది. ఆ శక్తిని పొందడమే ఆధ్యాత్మికత. ఉద్వేగాలనూ, కోర్కెలనూ జయించడమే ఆధ్యాత్మికత. జీవిత సమస్యలను పరిష్కరించడానికి నిరుపయోగమైన గారడీల వెంట వెళ్లడం మన శక్తిని వృథా చేయడమే తప్ప మరేమీ కాదు. అది మనస్సును పాడుచేస్తుంది. ఈ అబద్ధమే నేడు దేశ నైతికతను క్షీణింపజేస్తున్నది. మనలను యథార్థమైన మనిషిగా రూపొందించడానికి అవసరమైన విచక్షణాజ్ఞానం, సమాజశ్రేయస్సుకోసం కావలసిన చైతన్యాలను అందించే తత్త్వమూ, మతమూ నేడు అవసరం.

ఒక సందర్భంలో స్వామీజీ వేసవికాలంలో ఉత్తరప్రదేశ్‌లో రైలులో ప్రయాణం చేస్తున్నారు. ఆయనతోపాటు ఒక వ్యాపారస్థుడు కూడా ప్రయాణం చేస్తున్నాడు. స్వామీజీ వద్ద పైకంగాని మరే విధమైన సౌకర్యాలూ లేకపోవడం చూసి అతడు ఆయనను చిన్నచూపు చూడడమేగాక పరిహాసం కూడా చేయసాగాడు. ప్రతి స్టేషనులోను రైలు ఆగినప్పుడు సుష్టుగా తింటూ, స్వామీజీని పరిహసించడం కొనసాగిస్తూనే వచ్చాడు. చివరికి దారీఘాట్ అనే స్టేషన్ వచ్చింది. అది మిట్టమధ్యాహ్నం ఎండ మండిపోతున్నది. ఆకలిదప్పులతో స్వామీజీ

6

# విజయ కేతనం

ప్రకృతి వనరులూ, అటువంటివే అయిన మానవ ప్రయత్నాలూ చేయూతనివ్వడం వలన సంపత్తి వనరులలో అమెరికా ఆనాడూ ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉండేది. నేలబొగ్గు, ఇనుము, చమురు లాంటివి అక్కడ పుష్కలం. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానం కూడా త్వరితగతిన పురోగమించింది. ప్రకృతి వనరులను సముచితంగా ఉపయోగించుకొనే బుద్ధికుశలత, క్రొత్తవి కనుగొనడంలో ప్రతిభ కలగలసి అమెరికాకు ఈ సంపత్తి వనరులను అందించాయి. "ఈ దేశంలో ధనం నదిలా ప్రవహిస్తున్నది. సౌందర్యం దాని చిరు అల, విద్య దాని పెద్ద అల. సంపదలో వీరు పొర్లాడుతున్నారు.... ఇక్కడ అద్భుతమయిన తేజస్సు, శక్తి ప్రకటితమవుతున్నాయి. ఆహా! ఏం బలం, ఏం కార్యతత్పరత, ఏం పౌరుషం!" అని ఆశ్చర్యచకితులయ్యారు స్వామీజీ. అనేక లేఖల్లో ఆయన అమెరికా శక్తినీ, ప్రతిభనూ వేనోళ్ల శ్లాఘించారు.

విజ్ఞానాభివృద్ధీ, ప్రజాస్వామ్య సిద్ధాంతాల పురోభివృద్ధీ అనేకులను మతశాఖల పట్ల విశ్వాసాన్ని కోల్పోయేలా చేశాయి. వీరు నూతన భావాలను అభిలషించారు. కాని డబ్బు, ఇంద్రియ సుఖాల వెంట పరుగెత్తడంలో మనుషుల జీవితం ఉన్నత ఆదర్శాలకు దూరమయింది. అమెరికా ప్రజలకు ఈ వేగాన్ని ఇచ్చింది ప్రొటెస్టంట్ మత సంస్కర్త అయిన కాల్విన్ మత సిద్ధాంతాలే. కాల్విన్ ఏం చెప్పాడు? "కొందరు స్వర్గానికి పోతారు, కొందరు నరకానికి పోతారు – దీనిని భగవంతుడు ఎప్పుడో నిర్ధారణ చేశాడు. స్వర్గానికి వెళ్లేదెవరు? ధనవంతులు, ఆరోగ్యవంతులు, ఆనందంగా

ఉండేవారు. ఎందుకంటే డబ్బు, ఆరోగ్యం, ఆనందం అనేవి భగవదనుగ్రహానికి చిహ్నాలు. ఎవరికి ఇవి ఉన్నాయో వారికి భగవదనుగ్రహం ఉన్నట్లు అర్థం. కనుక వారు స్వర్గానికి పోతారు."

కాల్విన్ సిద్ధాంతం ప్రజలకు జీవితంపై ఒక ఉద్ధృతిని కల్పించింది. నరకానికి పోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. కనుక డబ్బు గడించడంలో అందరూ తలమునకలవసాగారు. బీదసాదలను దోపిడీకి గురిచేసి, దుర్బల దేశాలను బానిసలుగా చేసుకొని, విచక్షణారహితంగా పోటీపడి ఏదో విధంగా డబ్బు గడించాలనే ఉద్వేగం పాశ్చాత్యదేశాలలో కలిగించింది ఈ కాల్విన్ సిద్ధాంతమే. ఈ దృక్పథాన్ని స్వామీజీ తమ ప్రసంగాలలో తీవ్రంగా ఖండించారు.

"ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక తత్త్వాన్ని అవగతం చేసుకోవడానికి పాశ్చాత్యులకు చాలాకాలం పడుతుంది. వారందరికీ రూపాయి, అణా పైసలే సర్వస్వం. మతం వలన సంపదకానీ, ఆరోగ్యంకానీ, దీర్ఘాయువుకానీ లభించే పక్షంలో దానిని తండోపతండాలుగా ఆశ్రయిస్తారు; లేకుంటే దాని దరికి చేరరు.... ఇది చాలా పెద్ద దేశం; అత్యధికులు మతం గురించి అంతగా పట్టించుకోరు. 99.9 శాతం అట్టివారే. కేవలం దేశభక్తి పేరిటే క్రైస్తవమతం తన ఉనికిని చాటుకొంటున్నది, అంతే; అంతకంటే మరేమీ లేదు" అని స్వామీజీ వ్రాస్తున్నారు.

యూదు మతంలాంటి ఒకటి రెండు మతాలు తప్ప క్రైస్తవ మతంలో దాదాపు 200 శాఖలున్నాయి. ఈ 200 శాఖలు దాదాపు రెండు లక్షల సంస్థల మూలంగా పనిచేస్తున్నాయి. ఆసియా, ఆఫ్రికాలలోని జనుల మతం మార్చడమే వీరి ఏకైక కార్యం. దీనికోసం ఆ రోజుల్లో ప్రతి ఏటా దాదాపు 33 కోట్ల డాలర్లు ఖర్చు చేసేవారు.

క్రైస్తవమతం ఈ విధంగా అనేక శాఖలుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మొత్తం మీద కాస్త నిరాశానిస్పృహల్లో పడిందనవచ్చు. ప్రత్యేకించి బైబిల్ సృష్టివాదాన్ని, డార్విన్ పరిణామవాదం తుత్తునియలు చేసినప్పుడు క్రైస్తవ మతం ఒకింత కంపించింది. దానితోబాటు 'ఉన్నతస్థాయి విమర్శ' (Higher Criticism) పేరిట

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yuvataku+Swami+Vivekananda**

* * *